తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
24 మార్చి 2025
పేజీలు : 8
Follow :

# కాంగ్రెస్ ప్రభుత్వం లోనే అన్ని వర్గాల్లో సంతోషం

◆ కరీంనగర్ టిఎన్జీఓ భవన్‌లో జిల్లా అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో దవాత్ ఈ ఇఫ్తార్ ◆ ముఖ్య అతిథిగా హాజరైన రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**కరీంనగర్ బ్యూరో, మార్చి 23 (జనంసాక్షి)** ఆదివారం రోజు కరీంనగర్ టిఎన్జీఓ భవన్ లో జిల్లా అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో దవాత్ ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సీపీ గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్లు, ఇతర ముఖ్య అధికారులతో కలసి రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... నెల రోజుల పాటు ఉపవాసం దీక్షల , భగవంతుని ప్రార్థనల ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అన్ని కార్యక్రమాలు విజయవంతం కావాలని ప్రార్థనలు చేయాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ ప్రజాస్వామికంగా అందరూ సమనత్వంతో రాజ్యాంగం పరిధిలో బతకాలని ఆలోచనతో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంను ఆశీర్వదించండని ఇఫ్తార్ సందర్భంగా నెల రోజులు పాటు మరింత ప్రార్థనలు చేయాలని 25 న రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఇఫ్తార్ లో ముఖ్యమంత్రి పాల్గొంటున్నారని వారు తెలిపారు.



## విజ్జన్న ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం

# రైతులకు ఇబ్బందులు ఉండవు



◆ రైస్ మిల్లర్లతో రైతులకు సంబంధం లేదు,గింజ కటింగ్ లేకుండా కొనుగోలు
◆ గోదాం కొరకు ప్రభుత్వ స్థలాన్ని మంజూరు చేయిస్తా
◆ గతంలో చిన్నకల్వల చెరువులో 50 లక్షల నుండి కోటి రూపాయలమట్టిని అమ్ముకున్నారు
◆ సమావేశంలో ధ్వజమెత్తిన పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సుల్తానాబాద్,మార్చి 23(జనంసాక్షి) :** తాను ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం రైతులకు పేద ప్రజలకు ఎలాంటి కష్టాలు ఇబ్బందులు రానివ్వనని, తాను ఎమ్మెల్యేగా గెలవకముందు గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరి పరిస్థితి గమనించానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్పష్టం చేశారు. ఆదివారం మండలంలోని చిన్నకల్వల ప్రాథమిక పరపతి సహకార సంఘం సర్వసభ్య మహాజనసభ చైర్మన్ దేవరనేని మోహన్ రావు అధ్యక్షతన జరగగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ముఖ్య అతిథిగా హాజరుకాగా సహకార సంఘ చైర్మన్ దేవరనేని మోహన్ రావు, సీఈవో రమేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే విజయరమణారావుకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ గడచిన పది సంవత్సరాల బి ఆర్ఎస్ పాలనలో ఎన్నో అవినీతి అక్రమాలు జరిగిన ప్రజలు వారికే ఓట్లు వేశారని, మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన తర్వాత రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 17 నెలల కాలంలో తాను పెద్దపెల్లి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కాకుండా, రైతులకు గత ప్రభుత్వం లాగా ఎలాంటి కటింగ్ లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేయించానని స్పష్టం చేశారు. రైతులకు రైస్ మిల్లర్లకు ఎలాంటి సంబంధం లేదని తనకు రైస్ మిల్లర్లు అత్యంత దగ్గర వారు ఉన్నా కూడా , రైతులకు ఎలాంటి ఇబ్బందులు అన్యాయం జరగకూడదు అనే ఉద్దేశంతో మిగతా2లో



# ఆపదలో అన్నయ్యాడు

## ఆ కుటుంబానికి కొండంత అండయ్యాడు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 23 (జనంసాక్షి):** ట్రేడ్ లైసెన్స్ లేదంటూ,టీ స్టాల్ పై కేటీఆర్ ఫోటో ఉండటంతో సిరిసిల్లలో బతుకమ్మ ఘాట్ దగ్గర ఇటీవల శ్రీనివాస్ అనే వ్యక్తి టీస్టాల్ ను కలెక్టర్ ఆదేశాలతో మున్సిపల్ అధికారులు పూర్తిగా తొలగించిన విషయం తెలిసిందే.. అయితే సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయం ముందు శ్రీనివాస్ కుటుంబంతో పాటుగా ధర్నా చేస్తూ ఆదుకోవాలి అంటూ కేటీఆర్ ను కోరడంతో ఫోన్ లో పరామర్శించి ధైర్యం చెప్పాడు. సిరిసిల్ల చేరుకోని శ్రీనివాస్ కుటుంబాన్ని కలిసి త్వరలోనే తన సొంత ఖర్చులతో టీ స్టాల్ ఏర్పాటు చేసి అందిస్తాని ఆ కుటుంబానికి మాట ఇచ్చారు.మాట ఇచ్చినట్టుగానే కేటీఆర్ ఆదివారం సిరిసిల్లలో శ్రీనివాస్ కు కొత్త టీస్టాల్ ఆయన ప్రారంభించి ఆ కుటుంబలో సంతోషాన్ని నింపారు. ఇచ్చిన మాట ప్రకారం కొద్దిరోజుల్లోనే టీ స్టాల్ తిరిగి ఏర్పాటు చేయడం పట్ల శ్రీనివాస్ కుటుంబం సంతోషం వ్యక్తం చేస్తూ కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కేటీఆర్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## విజ్ఞన్న ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం రైతులకు ఇబ్బందులు ఉండవు

గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేయించాలని స్పష్టం చేశారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం నియోజకవర్గంలో రైతులకు గాని నిరుపేద ప్రజలకు గాని ఎలాంటి ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. ప్రాథమిక పరపతి సహకార సంఘం చైర్మన్ దేవరనేని మోహన్ రావు వినతి మేరకు గోదాముల నిర్మాణం కోసం ప్రభుత్వ భూములను కేటాయిస్తానని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం అధికారంలో ఉండగా చిన్నకల్వల లో ప్రజాప్రతినిధులు చెరువు మట్టి దాదాపు 50 లక్షల నుండి కోటి వరకు అమ్ముకున్నారని ధ్వజమెత్తారు. కనీసం గ్రామానికి ఏమన్నా ఉపయోగం ఉందా అని ప్రశ్నించారు. విజయ రమణారావు ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం నియోజకవర్గంలో ఎలాంటి అవినీతి అక్రమాలకు తావు లేకుండా పరిపాలన కొనసాగుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు జీవం పోశారని, గుర్తు చేశారు. కొండూరి రవీందర్రావు ప్రాథమిక పరపతి సహకార సంఘాలను అభివృద్ధి చేయడంలో ముందున్నారని కొనియాడారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కారం చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావును ఇతర ప్రజాప్రతినిధులను ప్రాథమిక పరపతి సహకార సంఘ చైర్మన్ దేవరనేని మోహన్ రావు సంఘ సీఈవో రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానం చేశారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా పలు రుణాల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు, మాజీ సర్పంచులు సుగుణాకర్ రావు, ఏరుకొండ తిరుపతి, ఏరుకొండ రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్,సాయిరి మహేందర్, మురళీధర్ రావుతో పాటు సంఘ పరిధిలోని రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీకం.. వందేళ్లుగా ఇఫ్తార్ విందు..




పెద్ద కొడప్గల్ మార్చి 23 (జనంసాక్షి): మతసామరస్యానికి ప్రతీకంగా నిలిచింది కాటేపల్లి గ్రామం. సీనియర్ నాయకులు, మాజీ ఉప సర్పంచ్ మల్లప్ప పటేల్ కుటుంబం గత 100 సంవత్సరాలుగా రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇస్తూనే వస్తుంది. ఇందులో భాగంగానే శనివారం ముస్లిం సోదరులకు సీనియర్ నాయకులు మల్లప్ప పటేల్ ఇఫ్తార్ విందు ఇచ్చారు. వంశపారం పర్యంగా ఇఫ్తార్ విందును ఇస్తున్న మల్లప్ప పటేల్‌ను ముస్లిం సోదరులు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. తదనంతరం మల్లప్ప పటేల్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం బసవేశ్వర జయంతి, హనుమాన్ జయంతి, దసరా ఉత్సవాలతోపాటు రంజాన్ సందర్భంగా అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రసూల్ పటేల్, తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే మక్కాన్..






**గోదావరిఖని, జనంసాక్షి:** సింగరేణి రామగుండం ఏరియా-1 అద్వర్యంలో గోదావరినది తీరప్రాంతంలో ఉన్న సమ్మక్క -సారలమ్మ గుడి వద్ద ఈకో పార్కు, రోడ్లు, షేడ్స్, టాయిలెట్స్, సైడ్‌వాల్సు, స్నానఘట్టాలు, పుష్కర ఘాట్ తదితర మౌలిక వసతులను సింగరేణి ద్వారా సుమారు రూ. 3 కోట్ల విలువైన పనులను ఆదివారం ప్రారంభించారు. రూ. 98లక్షలతో జీడికే. ఓసీ-5 పక్కన ఖబరిస్తాన్‌లో పలు మౌలిక సదుపాయాల పనులను రామగుండం శాసనసభ్యులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, రామగుండం ఏరియా-1 జీఎం డి. లలిత్ కుమార్ చేతులమీదుగా భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. రామగుండం శాసనసభ్యులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ సింగరేణి ద్వారా ఇటీవల సుమారు రూ. 15కోట్లతో నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. రోడ్ల విస్తరణ పనులు, పలు రకాల అభివృద్ధి పనులను కూడా త్వరలో పూర్తి చేసే విధంగా ప్రణాళికలు చేపడుతున్నామన్నారు. ఎన్నడ లేనివిధంగా గోదావరిఖని పారిశ్రామిక ప్రాంత అభివృద్ధి కోసం మున్సిపల్ కార్పొరేషన్.. సింగరేణి ద్వారా అనేక అభివృద్ధి పనులను చేపడుతున్నామని తెలిపారు. తెలంగాణలోనే ప్రసిద్ధి చెందిన సమ్మక్క-సారలమ్మ జాతర వచ్చే సంవత్సరం ఉన్నందున గోదావరినది తీరంలో ఉన్న సమ్మక్క-సారలమ్మ గుడిని ఒక పర్యాటక ప్రాంతంగా చేసేలా సింగరేణి ద్వారా పలు రకాల అభివృద్ధి పనులను ప్రారంభించామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ప్రాంతాన్ని ఒక పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దటానికి అన్ని రకాల ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. వచ్చే ఏడాది నిర్వహించే జాతర అంగరంగ వైభవంగా నిర్వహిస్తామనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహంకాళి స్వామి, పెద్దెల్లి ప్రకాష్, పొలసాని శ్రీనివాస్, ఎస్ఓటు జీఎం గోపాల్‌సింగ్, డీజీఎం (పర్సనల్) కిరణ్‌బాబు, జితేందర్‌సింగ్, వరప్రసాద్, వసంతకుమార్, కుమారస్వామి, రాజు, దుర్గప్రసాద్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కాటేపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**పెద్ద కొడప్గల్ మార్చి 23 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలం కాటేపల్లి గ్రామంలోని బోయవాడ కాలనీలో ఆదివారం ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందని, ప్రతి పల్లెలో రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు జుక్కల్ నియోజకవర్గంలోని పెద్ద కొడప్గల్ మండల అభివృద్ధికి అధికంగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, ఎంపీ సురేష్ షెట్కార్, ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మల్లప్ప పటేల్, చిన్న కొడప్గల్ సోసైటీ వైస్ చైర్మన్ గంగాగౌడ్, పార్టీ గ్రామ అధ్యక్షులు మొహిద్దిన్, నాయకులు మోగుల గౌడ్, రాంచందర్, చాంద్ పాషా, శంకర్, అశోక్, హన్మండ్లు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రవీందర్, తదితరులు ఉన్నారు.

## కవిత్వం సగటు మనిషికి బాసటగా నిలవాలి




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 23 (జనం సాక్షి):** కవిత్వం సగటు మనిషికి బాసటగా నిలవాలని, తెరవే జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ అన్నారు. కవిత్వం సగటు మనిషికి బాసటగా నిలవాలని సమస్యలను పరిష్కరించే మార్గంలో దిశా నిర్దేశం చేయాలని తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ అన్నారు. ఆదివారం కామారెడ్డి లోని సీనియర్ సిటిజన్స్ ఫోరంలో నిర్వహించిన కవి సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సాహిత్యం ఒక సృజనాత్మక ప్రక్రియతో కూడినదని, కవులు రచయితలు ఆలోచింపజేసే కవిత్వాన్ని రాయాలని కామారెడ్డి సాహిత్యం ఎంతోమందికి దిక్సూచిలా నిలుస్తున్నదని, యువ కవులను ప్రోత్సహించే దశలో తెలంగాణ రచయితల వేదిక ఎల్లప్పుడూ ముందు ఉంటున్నదని, యువకులు మంచి రచనలను అందించాలని అన్నారు. శుక్రవారం ఉగాది కవి సమ్మేళనం 28 శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు సీనియర్ సిటిజన్స్ ఫోరం లో తెలంగాణ రచయితల వేదిక కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ఉగాది కవి సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామని పాల్గొన్న వారందరికీ ప్రశంసా పత్రాలను అందజేస్తామని అన్నారు. ప్రముఖ కవి రచయిత పిని శెట్టి గంగా ప్రసాద్ రాసిన పద్య దర్శిని సమస్య పురనాలు పుస్తకాన్ని కూడా ఈ ఉగాది కవి సమ్మేళనంలో ఆవిష్కరిస్తున్నామని, తెరవే జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో సాహితీవేత్తలు పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో కాసర్ల రామచంద్రం చంద్రకాంత్ ఎనిశెట్టి గంగా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వడగండ్ల వానతో నష్టపోయిన రైతులు ఎవ్వరు అధైర్య పడవద్దు

- ✧ రైతన్నలకు అండగా ప్రభుత్వం ఉంటుంది
- ✧ వడగండ్ల వానతో నష్టపోయిన రైతులను ఆదుకుంటాం
- ✧ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు





**ఎలిగేడు,మార్చి 23(జనంసాక్షి) :** ఇటీవల కురిసిన వడగండ్ల వానతో నష్టపోయిన రైతులు అధైర్యపడవద్దని, రైతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హామీ ఇచ్చారు. ఆదివారంఎలిగేడు మండలంలోని ధూళికట్ట, జూలపల్లి, మండలంలో కొనరావుపేట, జూలపల్లి గ్రామాలల్లో,పర్యటించి ఆకాల వర్షాల కారణంగా నష్టపోయిన పంటలను అధికారులతో, స్థానిక నాయకులతో, రైతులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ అకాల వర్షం ద్వారా పెద్దపల్లి నియోజకవర్గంలోని జూలపల్లి మండలంలోని కోనరావుపేట, జూలపల్లి గ్రామాలల్లో, ఎలిగేడు మండలంలోని దూళికట్ట గ్రామంలో రైతుల వరి, మొక్కజొన్న పంటకు నష్టం జరిగిందని తక్షణమే నష్టపోయిన రైతుల పంట పొలాలతో పాటు మొక్కజొన్నను అంచనా వేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తో పాటు వ్యవసాయ శాఖ కమిషనర్ రామ కృష్ణా రావు, జిల్లా కలెక్టర్ తో మాట్లాడి నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు కృషి చేస్తామన్నారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బి ఆర్ఎస్ ప్రభుత్వంరైతులు ఎప్పుడు నష్టపోయిన పట్టించుకున్న పాపాన పోలేదని ప్రస్తుతం తాము రైతుల పక్షాన నిలబడి వారిని నష్టపోకుండా కృషి చేస్తున్నామన్నారు. అంతేకాకుండారైతులందరూ చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా చర్యలు తీసుకున్నామని ప్రతి రైతు గుంట భూమి కూడా ఎండిపోకుండా నీరు అందించేందుకు తాను కృషి చేస్తానని ఎట్టి పరిస్థితిలో రైతులు తూములు కాలువ గట్లను ధ్వంసం చేసి నీరును వృధా చేయవద్దని అలా చేస్తే క్రిమినల్ కేసులు నమోదవుతాయని తప్పకుండా ప్రతి రైతుకు నీరును అందించేందుకు సహకరిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు, అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు

### బోనమెత్తిన ప్రకాష్ రావు, అన్నయ్య గౌడ్

**సుల్తానాబాద్,మార్చి 23(జనంసాక్షి) :** గౌడ సంఘం ఆధ్వర్యంలో గ్రామ దేవత పోచమ్మ తల్లి బోనాలు ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. మున్సిపల్ కేంద్రంలోని గౌడ సంఘం ఆధ్వర్యం లో ప్రతి ఇంటి నుండి కుటుంబ సభ్యులతో మహిళలు బోనాన్ని ఎత్తుకొని డప్పు చప్పులతో, శివసత్తుల,పూనకాలతో పురవీధుల్లో తిరుగుతూ అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. అనం తరం భక్తిశ్రద్ధలతో అమ్మవారికి నైవే ద్యాన్ని సమర్పించి, అమ్మవారి దీవెనలు అందుకున్నారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కె ట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు లు హాజరై, పోచమ్మ బోనాలు ఎత్తు కున్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వర్షా లు బాగా కురిపించి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని,సు ఖ సంతోషాలతో వర్ధిల్లాలని,కోరారు.ఈ కార్యక్రమంలో మంద శ్రీనివాస్ గౌడ్, పొన్నం తిరుపతి గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, పొడేటి వెంకటేష్ గౌడ్, అంతటి సాగర్ గౌడ్, కెక్కర్ల శ్రీనివాస్ గౌడ్,అనపురం శ్రీనివాస్ గౌడ్, కొయ్యడ రమేష్ గౌడ్,పొన్నం శ్రీనివాస్ గౌడ్, బాలసాని కరుణాకర్ గౌడ్, అణపురం సతీష్ గౌడ్,కొయ్యడ ఎల్లయ్య గౌడ్,వేముల శ్రీకాంత్ గౌడ్ , అంతటి చిరంజీవి గౌడ్,మంద రంజిత్ గౌడ్,మంద శివ గౌడ్ తోపాటు గౌడ సంఘం నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ట్రాన్స్‌జెండర్ దీపును చంపిన

## బన్నీని ఉరి తీయాలి..

**గోదావరిఖని, జనంసాక్షి:** తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్‌జెండర్ అధ్యక్షురాలు ఓరుగంటి లైలాఅమ్మ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ట్రాన్స్ కమ్యూనిటీ ట్రాన్స్‌జెండర్ దీపుకు ఆత్మశాంతి చేకూరాలని ప్రధాన చౌరస్తాలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.క్యాండిల్‌తో నివాళులర్పించారు.ఈనెల 19న ఆంధ్రప్రదేశ్ అనకాపల్లిలో ట్రాన్స్‌జెండర్ దీపును ప్రేమించి అతికిరాతకంగా చంపి ముక్కలుముక్కలుగా నరికి వివిధ ప్రదేశాలలో వేసిన అంతకుడు దుర్గాప్రసాద్ అలియాస్ బన్నీని వెంటనే ఉరితీయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వం స్పందించి ట్రాన్స్‌జెండర్ దీపు హత్యకు కారకుడైన నిందితులను బహిరంగంగా ఉరి తీయాలని, ఎన్‌కౌంటర్ చేయాలని,ట్రాన్స్‌జెండర్‌కు ప్రత్యేక కొత్త చట్టాలు రావాలన్నారు. దీపుకు న్యాయం జరిగేలాగా ఈ తెలుగు రాష్ట్రాలు పోరాడాలని పెద్దపల్లి ట్రాన్స్ కమ్యూనిటీలుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో శివాని, లాస్య, భవాని, అమిత, శ్రీసుష్మ, శ్రీవర్ష, తశ్విక, గాయత్రి, సీత, శుభనంద, సంతోషిని, హైదేహి, తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చొప్పదండి, మార్చి 23 (జనం సాక్షి): చొప్పదండి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో 2014- 16 ఇంటర్ చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలు గుర్తు చేసుకుని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు చెప్పిన అప్పటి ఉపాధ్యాయులు ఐలయ్య, రాజమౌళి, శరత్ లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పిట్టల నాగరాజు ఆర్మీ, పెద్ది శ్రీను, కళ్యాణ్, రాజశేఖర్, మహేష్, ప్రమోద్ శ్రీధర్ లు పాల్గొన్నారు.

## పద్మశాలీ న్యాయవాదుల సత్తా చాటాలి

సుల్తానాబాద్,మార్చి 23(జనంసాక్షి) : తెలంగాణ బార్ కౌన్సిల్ తోపాటు వివిధ బార్ అసోసియేషన్ ఎన్నికలలో పద్మశాలి న్యాయవాదులు తమ సత్తా చాటాలని తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ దుస్స జనార్దన్ అన్నారు. ఆదివారం మండలంలోని చిన్నకల్వల గ్రామ పరిధిలోని బి.కె. రిసార్ట్ లో గోదావరిఖని సీనియర్ న్యాయవాది మేరుగు మల్లేశం ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా పద్మశాలీ న్యాయవాదులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ పద్మశాలీలు అన్ని రంగాల్లో ముందుండాలని, పద్మశాలీ న్యాయవాదులు ఐక్యంగా ముందుకు సాగుతూ బార్ కౌన్సిల్ తో పాటు అన్ని బార్ అసోసియేషన్ లలో ప్రాతినిధ్యం వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం దుస్స జనార్దన్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ అడ్వకేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గంజి గణేష్, మాజీ అధ్యక్షులు కొండబత్తుల రమేష్, మేరుగు సుభాష్, గోదావరిఖని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీష్, బూర్ల లక్ష్మీనారాయణ, కట్ల మల్లేశం, పులి అశోక్ కుమార్, సుల్తానాబాద్ ఏజిపి దూడం ఆంజనేయులు, బొట్ల లక్ష్మినారాయణ, సామల రాజేంద్ర ప్రసాద్, పెగడ శ్యాం సుందర్, బూర్ల వంశీ కృష్ణ, కొండబత్తుల ఆంజనేయులు, రాగిణి, రజని, సువర్ణ, సంకీర్తన లతోపాటు జిల్లా లోని పద్మశాలీ న్యాయవాదుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## కార్పొరేషన్ కమిషనర్‌కు మాల సంఘం వినతీపత్రం..



గోదావరిఖని, జనంసాక్షి: రామగుండం కార్పొరేషన్ పరిధిలో చేపట్టే ప్రభుత్వ కార్యక్రమాలకు మాల సంఘం నాయకులను భాగ స్వాములుగా చేయవలసిందిగా తెలిపారు. రామ గుండం కార్పొరేషన్ పరిధిలో వేలాది మంది మాల సామాజిక వర్గానికి చెందిన ప్రజలు పార్టీలకు అనుబంధం కాదని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలకు మాల సంఘం నాయకులను ఆహ్వానించాలని నాయకులు వినతీపత్రంలో కోరారు. మాలల ప్రాతినిధ్యం..భాగస్వామ్యాలను తీసుకొని కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. కార్యక్రమల కూర్పు నిర్వహణలో కమిటీలలో మాల సంఘం నాయకులకు తగు ప్రాతినిధ్యం కల్పించాలని సూచించారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి రామగుండం కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాలను శుభ్రపరచి రంగులు వేయటానికి ఈ నెల 14న అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా విగ్రహాలను శుభ్రం చేసి పరిసరాలను అందంగా తీర్చిదిద్దవలసిందిగా కోరామన్నరు.వినతీపత్రం ఇచ్చిన వారిలో రామగుండం కార్పొరేషన్ మాల సంఘం కార్య నిర్వహణ అధ్యక్షులు కొండ కుమార్, ప్రధాన కార్యదర్శి మర్రి ఐలయ్య, అఖిలభారత అంబేద్కర్ విజ్ఞాన పరిషత్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు ఎరుకల లక్ష్మణరావు, నాయకులు ముక్క సుదర్శన్, లింగయ్య, నంది నరేష్, నంది నగేష్, నూకల మొండి, తెగుట్ల మల్లయ్య, మాల సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేకే మహేందర్ రెడ్డి సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు



**గంభీరావుపేట మార్చి 23 (జనంసాక్షి):** సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి సహకారంతో గంభీరావుపేట మండలంలోని అన్ని గ్రామాలకు మరిన్ని నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేయిస్తామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు, ఆదివారం రోజున శ్రీగాధ, రాజుపేట గ్రామాలలో 35 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు సీసీ రోడ్ల నిర్మాణంకు భూమి పూజ చేశారు, అనంతరం పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం గంభీరావుపేట మండలానికి కేకే మహేందర్ రెడ్డి సహకారంతో కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు ప్రారంభించామని ఇంకా నాలుగు సంవత్సరాల కాలంలో గంభీరావుపేట మండలంలోని అన్ని గ్రామాలకు నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేసి తీరుతామని ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు అన్నారు, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు వాటిని నెరవేర్చే ప్రయత్నం చేస్తున్నదని గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు కొన్ని ఆటంకాలు కలుగుతున్నాయన్నారు, అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలను అదేవిధంగా అభివృద్ధి పనులకు ఆర్థిక పరిస్థితులను బట్టి అమలు చేస్తున్నారని అన్నిటికంటే ముఖ్యంగా బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగంలో 29% రిజర్వేషన్ల నుంచి 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టి ఆమోదింపచేయడం చారిత్రాత్మకం అని పర్శ హన్మాండ్లు అన్నారు, అదేవిధంగా ఎన్నో ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ ఉద్యమం జరుగుతున్న క్రమంలో వర్గీకరణ బిల్లును కూడా శాసనసభలో ఆమోదించడం కాంగ్రెస్ ప్రభుత్వ చిత్త శుద్ధి కీ నిదర్శనం అన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు అల్లే రాజం, దిడ్డి నవీన్, దిడ్డి హరీష్, అల్లే లక్ష్మణ్ ,బండి సత్యం , అల్లే రమేష్, కత్తుల బాబు, అల్లే రాజయ్య, ముద్దసాని లింగం, దిడ్డి బాల రాజు, ముద్దసాని హనుమాన్లు, దిడ్డి నరసింహులు, బండి గోవర్ధన్, తార్క భరత్, బంధేల రాజు, బందేల సంజీవ్ ,దిడ్డి స్వామి, కోడూరు రాజు, ముడికే రాజు, దిడ్డి హరీష్ మొడికే సురేష్,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# లింగాకర్షణ బుట్టల ప్రదర్శన పద్ధతిపై అవగాహన





**నాగిరెడ్డిపేట్, మార్చి 23 (జనంసాక్షి) :**ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం నాగిరెడ్డిపేట్ మండలం పోచారం గ్రామంలో ఆరవ రోజు భాగంగా క్షేత్ర పర్యటనలో వరి పంటలో మోగిపురుగు (కాండం తొలిచే పురుగు) ఉధృతికి లింగాకర్షణ బుట్టలచే ఎన్ఎస్ఎస్ శిబిరం వారు వాటికి అరికట్టే విధానంపై గ్రామస్తులకు అవగాహన కల్పించడం జరిగింది.లింగాకర్షణ బుట్టల ద్వారా పంటల్లో చీడపురుగుల నియంత్రణ సులభమైతుందని మరియు పర్యావరణానికి హాని లేకుండా పంట దిగుబడులను పెంచుతుందని తెలపడం జరిగింది.తదుపరిగా కిచెన్ గార్డెన్తో పోషకార భద్రతపై అవగాహన కల్పించడానికి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పరిశుభ్రమైన రసాయన రైత కూరగాయలను మరియు పండ్లను స్వయంగా పెంపొందించుకోవడం ఎంతో ప్రాముఖ్యమైనదని వివరిస్తూ ఎన్ఎస్ఎస్ శిబిరం వారు గ్రామ ప్రజలకు ప్రాథమిక సమాచారాన్ని అందించడం జరిగింది.కిచెన్ గార్డెన్ యొక్క ప్రాముఖ్యతను మరియు దాని ద్వారా వచ్చే పోషక విలువల గురించి తెలియజేయడం జరిగింది.వ్యవసాయ ఆధారిత పరిశ్రమల సందర్శనలో భాగంగా రైస్మిల్లు సందర్శించడం జరిగింది.వడ్లను వడ్ల నుండి బియ్యాన్ని యంత్రాల నుండి ఉధృతి చేసే విధానాన్ని అక్కడి పరిశ్రమలు స్పష్టంగా వివరించడం జరిగింది.చివరగా మత్తు పదార్థం నిషేధంపై ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ విజిత శ్రీనివాస్ రెడ్డి, ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ అనిల్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ అధికారులు శివాని,ఉపేందర్,వాలెంటర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎర్ధండిలో ఘనంగా మల్లన్న జాతర



**ఇబ్రహీంపట్నం, మార్చ్ 23,(జనంసాక్షి) :** ఇబ్రహీంపట్నం మండలం ఎర్ధండి గ్రామంలో ఆదివారం నాడు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా మల్లన్న జాతర నిర్వహించారు. డప్పు చెప్పులతో గోదావరి నీటిని తీసుకువచ్చి, మల్లన్న ఆలయాన్ని శుద్ధి చేశారు. ఒగ్గు కళాకారులు నృత్యాలు, విన్యాసాలు ఆటపాటలతో గ్రామంలో ఊరేగింపుగా తరలినారు.సుమారుగా 500 మంది గ్రామస్తులు మల్లన్నకు బోనాలు సమర్పించారు. గ్రామస్తులు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విడిసి అధ్యక్షులు సాన గంగారెడ్డి, ఉపాధ్యక్షులు దేశెట్టి గంగ రాజన్న, సభ్యులు గూడూరు గంగాధర్, గన్నారపు రామస్వామి, నీరటి రతన్ , తెడ్డు రాజారెడ్డి, బాశెట్టి రమేష్, భీమ రవి, పెద్దిరెడ్డి సాయిరెడ్డి, కాయిపల్లి రాజారెడ్డి, కటకం జలపతి, కల్లెడ నారాయణ, గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా జక్కోజు రమేష్



**శంకరపట్నం మార్చి 23 (జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూరు శివారులోని ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన సమావేశం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా జక్కోజు రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్ ఆదేశాల మేరకు జిల్లా కార్యవర్గ సభ్యుడు గాజుల స్వామి ఆధ్వర్యంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా గొట్టే అర్జున్, బుర్ర సత్యనారాయణ, దామెర సతీష్, ప్రధాన కార్యదర్శిగా మాతంగి శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా దేవునూరి రవీందర్, కోశాధికారిగా మోతే సదానందం, ప్రచార కార్యదర్శిగా పెన్ రెడ్డి తిరుపతిరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా కొరిమి సంతోష్ లను ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు జక్కోజు రమేష్ మాట్లాడుతూ విలేకరులు ఎదుర్కొంటున్న సమస్యలు అక్రిడేషన్ కార్డు, హెల్త్ కార్డు, ఇళ్ల స్థలాలు తదితర సమస్యలపై పోరాడుతానని, ఈ సమస్యల పరిష్కారాలకు జిల్లా సంఘం సమన్వయంతో పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో మండల పాత్రికేయులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



**తంగళ్ళపల్లి, మార్చి 23 (జనంసాక్షి) :** తంగళ్ళపల్లి మండలం, ఇందిరమ్మ కాలనీలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమం మండల బిజెపి అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ పార్లమెంటు సభ్యులు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద ఐదు లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించుకోవడం జరిగిందని అన్నారు. తంగళ్ళపల్లి మండలానికి ఒక కోటి 75 లక్షల రూపాయల నిధులు కేటాయించారని తెలిపారు. ప్రతి గ్రామంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ నిధులను కేటాయించినందుకు గాను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్కు గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఇటుకల రాజు ,పోకల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సిలివేరి ప్రశాంత్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి ,అజయ్, నందగిరి నవీన్ ,అల్వాల గణేష్, శ్రీనివాస్ ,భాస్కర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# అర్ధ మండల దీక్షలు స్వీకరించిన అంజన్న భక్తులు



**ఇబ్రహీంపట్నం , మార్చ్ 23,(జనంసాక్షి) :** శ్రీ గండి హనుమాన్ దేవాలయములో ఆదివారం నాడు ఆంజనేయ స్వామి భక్తులు 21 రోజు దీక్ష స్వీకరణలో మాలలు వేసుకోవడం జరిగింది. అర్చకులు మాధవచార్యులు మాలలు వేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈ ఓ విక్రమ్ మాట్లాడుతూ 1023 భక్తులు మాలదారణ వేసుకున్నారని, 1,02,300 వందల ఆదాయము సమకూరిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఏ. రామానుజం,ధర్మకర్త మనోజ్,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామకం



**రాయికల్, మార్చి 23(జనంసాక్షి):** రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ రైతు ఐక్య వేదిక ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్నారని పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామకమని రాయికల్ మండల రైతు ఐక్యవేదిక నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి మండిపడ్డారు.అక్రమ అరెస్టులతో అన్నదాతలను ఆపలేరని మార్చ్ 24 రోజున చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని పేర్కొన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు రుణమాఫీ,పసుపుకు మద్దతు ధర, రైతు భరోసా అమలు చేయాలని డిమాండ్ చేశారు. శనివారం రాత్రి 12 గంటలకు నిద్ర ఉన్న వారి ఇళ్లలోకి వెళ్లి ముందస్తు అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని అన్నారు.బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో సమాజంలోని ప్రతి వ్యక్తికి నిరసన తెలిపే హక్కును కల్పిస్తే.ఆ స్వేచ్ఛా హక్కును కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తున్నదని విమర్శించారు.

# కళాధర పబ్లిక్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఉత్సవ్ 25

- మొదటి సంవత్సరంలోనే ఐఐటీ అకాడమిక్ విద్యలో ముందస్తు ప్రణాళికలతో విద్యార్థులకు బోధన




**కథలాపూర్, మార్చి 23,(జనంసాక్షి):** కథలాపూర్ మండలంలోని కళాధర పబ్లిక్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శనివారం రోజున సాయంత్రం ఉత్సవ్ 25 సెలబ్రేషన్ నిర్వహించడం జరిగింది. ఈట్టి నిర్వహణ ప్రోగ్రాంలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.మరియు మండలంలోని వివిధ పార్టీల నాయకులు మరియు ఎమ్మార్వో వినోద్ కుమార్, సి ఐ. సురేష్, ఎస్సై నవీన్ కుమార్ విద్యార్థి విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజలు పాల్గొనడం జరిగింది. స్కూల్ చైర్మన్ మాట్లాడుతూ కళాధార పబ్లిక్ స్కూల్లో ఎక్కడలేని విధంగా విద్యను అందించడంలో మేము మీ ముందు ఉంటామని మేము స్థాపించిన మొదటి సంవత్సరంలోనే కార్పొరేట్ స్థాయి విద్యను మా ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు చక్కటి బోధన అందిస్తున్నారు. అని తెలియజేశారు. ముందస్తు ఐఐటి అకాడమిక్ విద్యను ప్రారంభించడం జరిగింది. మొదటి వార్షికోత్సవం ప్రోగ్రాంలో విద్యార్థులు ఆటపాటలతో అలరించారు.

## చలో హైదరాబాదును జయప్రదం చేయండి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 23 (జనంసాక్షి) :** గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారించాలని కోరుతూ ఈనెల 25 న చలో హైదరాబాద్ ను జయప్రదం చేయాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట్ గౌడ్ జిల్లా అద్యక్షులు బాలనర్సు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గ్రామ పంచాయతీ కార్మికుల కు ప్రభుత్వం మే వేతనాలు ఇస్తామని చెప్పి 15 నెలలు కావస్తున్నా ఈనాటికీ పట్టించుకోవడం లేదని కావున ప్రభుత్వం అసెంబ్లీలో చర్చించి గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని వేతనాలు ప్రభుత్వం మే ఇవ్వాలని డిమాండ్ చేశారు. చాలి చాలని వేతనం తో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. కావున కనీస వేతనం 18 వేలు ఇవ్వాలని, ఇన్సూరెన్స్ పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించలంటె పోరాటాలు శరణ్యం అని కావున జిల్లాలో ఉన్న గ్రామ పంచాయతీ కార్మికులు 25 న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమం ను జయప్రదం చేయాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట్ గౌడ్ జిల్లా అద్యక్షులు బాలనర్సు పిలుపునిచ్చారు.

## యువత భగత్ సింగ్ అడుగుజాడల్లో పయనించాలి

◆ కాంగ్రెస్ నాయకులు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్ బ్యూరో, మార్చి 23 (జనంసాక్షి) :**యువత భగత్ సింగ్ అడుగుజాడల్లో పయనించాలని కాంగ్రెస్ నాయకులు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ 94 వ వర్ధంతి వేడుకలు కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దేశంలోని ప్రజలకు వాక్ స్వాతంత్రమే కాకుండా, ఆర్థిక సామాజిక రాజకీయ స్వాతంత్ర్యంతో కూడిన సమానత్వం రావాలని భగత్ సింగ్ కోరుకున్నాడన్నారు. ఆయన రచనలు నేటి యువతరం అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న రాజగురు, సుఖదేవ్ లాంటి యువతరాన్ని స్ఫూర్తిగా తీసుకొని యువత అవినీతి రహితమైన రాజకీయాల్లోకి రావాలన్నారు.

## నిరంతరం స్వామి వారి సేవలో ఉండాలి

◆ ఆలయ అర్చకులు మాటోడ్కర్ పవన్ శర్మ



**ఇబ్రహీంపట్నం, మార్చ్ 23,(జనంసాక్షి) :**మండలంలోని ఎర్ధండి గ్రామంలో ఆదివారం నాడు ఆంజనేయ స్వామి భక్తులు 21 రోజు దీక్ష స్వీకరణలో భాగంగా మాలలు వేసుకోవడం జరిగింది.శ్రీ వెంకటేశ్వర ఆలయ అర్చకులు పవన్ శర్మ భక్తులకు మాలలు వేశారు. ఈ సందర్భంగా పవన్ శర్మ మాట్లాడుతూ దీక్షలు స్వీకరించిన స్వాములు ఆంజనేయ స్వామి వారి సేవలో ఉండాలని, నిత్యం హనుమాన్ చాలీసా, దండకం పారాయణం చేయాలని సూచించారు. కన్నె, కత్తి, గంట, గద, గురు స్వాములు పాల్గొన్నారు.

## మల్లన్న స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్



**కథలాపూర్, మార్చి 23,(జనంసాక్షి) :**కథలపూర్ మండలంలోని ఊటుపల్లి గ్రామంలోని శ్రీ మల్లన్న స్వామి వారి జాతర మహొత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లన్న స్వామి ఆశీర్వాదలతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. ఆలయ కమిటీ అడిగిన వెంటనే మల్లన్న సన్నిధిలో నంది విగ్రహం కొనిచ్చిన ప్రభుత్వ విప్. ప్రజాసేవకే ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అని నిరూపిస్తున్న ఆది శ్రీనివాస్ కు గ్రామస్థులు మల్లన్న భక్తులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఇట్టి కార్యక్రమంలో ప్రభుత్వ విప్ తో మల్లన్న స్వామి దర్శించుకున్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి నాగరాజు, ఎం డీ.అజీమ్, వాకిట్ రాజారెడ్డి, మార్కెట్ కమిట్ చైర్మన్ నారాయణరెడ్డి, ముధం శేఖర్, ప్రవీణ్, గడ్డం చిన్నరెడ్డి, తోట్ల అంజయ్య, భైర దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఖనిలో భగత్ సింగ్ వర్ధంతి

◆ భావితరాలకు స్ఫూర్తి సర్దార్ భగత్ సింగ్



**గోదావరిఖని, (జనంసాక్షి) :** స్వాతంత్ర సమరయోధుడు కామ్రేడ్ సర్దార్ భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా గోదావరిఖనిలో అఖిల భారత యువజన విద్యార్థి సమాఖ్య(ఏఐవైఎఫ్-ఏ ఐ ఎస్ ఎఫ్) రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో సర్దార్ భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక భాస్కరరావు భవన్ నుండి చౌరస్తా వరకు కాగడాల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోశిక మోహన్ జిల్లా మాజీ కార్యదర్శి గౌతమ్ గోవర్ధన్, సిపిఐ నగర కార్యదర్శి కే కనకరాజ్ , సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి ఆరెల్లి పోశం మాట్లాడుతూ "స్వాతంత్ర సంగ్రామంలో ఉరితాడును ముద్దాడిన యోధుడు సర్దార్ భగత్ సింగ్ అని అతని జీవితం ఎంతోమంది యువకులకు ఆదర్శమని వారన్నారు. 23 ఏళ్ల వయసులోనే బ్రిటిష్ పాలకుల వెన్నులో వణుకు పుట్టించే విధంగా పార్లమెంట్ పై బాంబు వేసి తన స్వతంత్ర కాంక్షను తెలియజేసిన ధీరుడు సర్దార్ భగత్ సింగ్ అని, అంతేకాకుండా స్వతంత్ర సంగ్రామంలో లాలా లజపతిరాయ్, గాంధీజీలు చేసే ఉద్యమానికి ఆకర్షితుడైన భగత్ సింగ్ విద్యార్థి దశనుండే స్వతంత్ర సంగ్రామంలో పాల్గొనడం తో పాటు బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన ధీరుడు భగత్ సింగ్ అని అన్నారు. 1931 మార్చ్ 24న భగత్ సింగ్ తో పాటు రాజ్ గురూ ,సుఖ్ దేవ్ లను ఉరితీయాలని నిర్ణయించినప్పటికీ అప్పటి చట్టాలకు వ్యతిరేకంగా 23న రాత్రి ఆ ముగ్గురిని ఉరితీసి ముక్కలుగా నరికి సట్లెజ్ నదిలో కలపడం జరిగిందని దాన్ని నిరసిస్తూ ఆనాడే వేలాది మంది ప్రజలు ఆ రాత్రంతా కాగడాలతో జైలు పరిసరాలను ముట్టడించారని వారు తెలిపారు. బ్రిటిష్ పాలకుల క్షమాభిక్షను తన అరికాలితో తన్ని ఉరితాడును ముద్దాడిన భగత్ సింగ్ను పక్కనబెట్టి బ్రిటిష్ పాలకుల క్షమాభిక్ష పై బయటికి వచ్చి వారి అడుగులకు మడుగులొత్తిన సావర్కర్ జీవిత చరిత్రను ఈరోజు పాఠ్యపుస్తకాలో చేర్చడం దుర్మార్గ చర్యని అన్నారు. భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా దేశవ్యాప్తంగా భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని దేశవ్యాప్తంగా అమలు చేసి ప్రతి నిరుద్యోగికి ఉద్యోగం కల్పించాలని , అలాగే భగత్ సింగ్ ను స్వాతంత్ర సమరయోధుడుగా గుర్తించి ఆయన జయంతి వర్ధంతిలను ప్రభుత్వమే నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. దేశంలో ఉన్న విద్యార్థి యువత భగత్ సింగ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న మత చాందసవాద రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రస్తుతం దేశ యువతను పట్టిపీడిస్తున్న డ్రగ్స్ మరియు బెట్టింగ్ యాప్లకు యువత దూరంగా ఉండాలని సూచించారు. ఈ కాగడాల ప్రదర్శన ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లిమార్కపురి సూర్యలి అధ్యక్షతన జరగగా జరగా ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆరేపల్లి మనస్ కుమార్, రంగు శ్రీను,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణిగుంట్ల ప్రీతం, తాళ్లపల్లి సురేందర్ మడికొండ ఓదామ్మ ఆసాల రమ శనిగరపు చంద్రశేఖర్ రాణవేణి సుధీర్ కుమార్, పడాల కనకరాజ్, మల్లేష్, గుడిసెల నరేష్, సోహెల్, వెంకట్ రెడ్డి, భాస్కర్, నాగరాజు, రేణుక, తిరుమల , ఏడుకొండల రాజమ్మ, సుజాత పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు పరామర్శలు



మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి మంథని మండల పరిధిలోని పోతారం గ్రామానికి చెందిన ఎడ్ల శ్రీనివాస్ తల్లి ఎడ్ల వెంకటమ్మ ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందగా, అలాగే విలోచవరం గ్రామానికి చెందిన కొంవేన సాయితేజ, దేవర కొండ లక్ష్మి, ఇటీవల మరణించగా చెందగా వారి కుటుంబాలను ఆదివారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## లైఫ్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం



**కమ్మర్పల్లి 23మార్చి(జనంసాక్షి) :** లైఫ్ హాస్పిటల్ ధన్వంతరి విజయ యాత్రలో భాగంగా ఆదివారం రోజున ఉప్లూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది ఉప్లూర్ గ్రామ ప్రజలతో పాటు నాగపూర్,రాజ రాజేశ్వర్ నగర్, ధమ్మన పెట్ గ్రామ ప్రజలు ఉచిత వైద్య శిబిరానికి వచ్చిరు వారిని డాక్టర్ భాను రామగిరి (ఎండి జనరల్ ఫిజీషియన్ డయాబెటాలజిస్ట్) డాక్టర్ శ్రీకాంత్ లోయ (డిఎం న్యూరో) డాక్టర్ స్రవంతి రెడ్డి (ఎండిడిజి ఓ) వైద్యులు శిబిరానికి వచ్చిన 210 మందిని పరీక్షించి ఉచితమందును పంపిణీ చేశారు. 30 మందిని మెరుగైన చికిత్స నిమిత్తం సిఫార్సు చేశారు.ఈ కార్యక్రమంలో కమ్మర్పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ రేగుంట దేవేందర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బద్దం చిన్నారెడ్డి,మురళి,దయానంద్, లక్ష్మణ్ హాస్పిటల్ మేనేజ్మెంట్ వేణు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక



**గాంధారి, మార్చి22 (జనంసాక్షి) :** ఎన్‌బిసిసి బ్యాంక్ గోల్డ్ అప్రైజర్ యూనియన్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నూతనంగా కార్యవర్గం ఎన్నుకోవడం జరిగినది. నాగారంలో బ్రహ్మంగారి గుట్ట కళ్యాణ వేదిక కార్యక్రమం నిర్వహించారు. అధ్యక్షులు: గవ్వల పల్లి ప్రభాకర్ చారి, ఉపాధ్యక్షులు బాలచంద్రం చారి, ప్రధాన కార్యదర్శి: మూడపల్లి రాజు చారి,క్యాషియర్, కాత్రోజు ప్రభాకర్ చారి, నియమించడం జరిగింది. కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మల్లన్న జాతర బోనాల పండుగ



**కథలాపూర్,మార్చి 23,(జనంసాక్షి):** కథలాపూర్ మండలంలోని ఊటుపల్లి గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి జాతర నిర్వహించడం జరిగింది. ఇట్టి జాతరలో మాతలు గ్రామ ప్రజలు ఓగ్గు చప్పుడు డబ్బులతో ప్రదాన కూడలిలో నుండి మల్లికార్జున స్వామికి బోనాలు సమర్పించడం జరిగింది.

# భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి

◆ పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి జి సురేష్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 23 (జనంసాక్షి) :** భారత ఉపఖండాన్ని ప్రభావితం చేస్తూ ప్రాణాలర్పించిన భగత్ సింగ్ రాజగురు, సుఖ దేవ్ లు స్ఫూర్తితో ఉద్యమించాలని పిడియస్‌యూ రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శి జి సురేష్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవుని పల్లి లో గల భగత్ సింగ్ విగ్రహానికి శనివారం 94వ వర్ధంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ భారత స్వతంత్ర సంగ్రామంలో వందలాదిగా ఉద్భవించిన సాయుధ విప్లవ వీరులలో భగత్ సింగ్,రాజగురు, సుఖదేవ్ లు ప్రత్యేకతను సొంతం చేసుకున్నారని, భారతదేశం ఎదుర్కొంటున్న సమస్యలను మార్క్సిజాన్ని జోడించి విశ్లేషించిన మహా మెదడు ను దేశం కోల్పోయిందని భగత్ సింగ్ 94వవర్ధంతిలో ఆయన అన్నారు. సామ్రాజ్యవాదానికి, పెట్టుబడుదారి విధానానికి, కులతత్వానికి, మతతత్వానికి వ్యతిరేకంగా పోరాడే భారత ప్రజలకు భగత్ సింగ్ నిరంతర పోరాట స్ఫూర్తిదాయకమని వారు అన్నారు. నేడు భారతదేశం హిందుత్వ ఫాసిజంతో ప్రత్యేకమైన పరిస్థితిని ఎదుర్కొంటుందని భగత్ సింగ్ అతని సహచరులు రాజగురు,సుఖ దేవ్‌లు ఏ విధంగా అయితే మతాన్ని పూర్తిగా వ్యక్తిగతమని ప్రకటించి మతాన్ని అన్ని స్థాయిల్లో తీవ్రంగా వ్యతిరేకించి మతం విషయంలో రాజీ పడిని శత్రువుల్లా వ్యవహరించారో నేడు భారత విద్యార్థి, యువకులు వారి స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందని, అన్నారు.. నేడు దేశంలో ఒకే జాతి ఒకే మతం ఒకే భాష అంటు ఫెడరల్ సూత్రాలకు వ్యతిరేకంగా బిజెపి పాలన కొనసాగిస్తుందని, అందులో భాగంగానే పార్లమెంట్ అభిప్రాయాలను సైతం లెక్క చేయకుండా నూతన జాతీయ విద్యా విధానం అమలు చేయడం కోసం స్కిల్ ఇండియా పేరుతో బలవంతంగా ఆమోదించుకొని ప్రభుత్వ విద్యను బలి పీఠంపై ఎక్కిస్తుందని. యూనివర్సిటీల నూతన ముసాయిదాను తీసుకొచ్చి విశ్వవిద్యాలయాలలో పరిశోధక విద్యార్థులపై, ప్రజాస్వామ్య విలువలపై దాడి చేస్తుంది. దేశంలో కోట్లాదిమంది విద్యార్థి యువకులను కంపెనీ యాజమాన్యాలకు బానిసలను అందించే విధంగా విద్యా వ్యవస్థ మార్చబోతుంది. బిజెపి అనుసరించే విధానాలపై నేటి విద్యార్థి యువకులు భగత్ సింగ్ రాజగురు,సుఖదేవుల స్ఫూర్తితో ప్రశ్నించి వ్యవస్థ మార్పు కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా కార్యదర్శి ఏ ప్రకాష్, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా నాయకులు దేవిసింగ్,పి డిఎస్‌యు జిల్లా నాయకులు రాకేష్ ,శేఖర్, శ్రీకాంత్ ,శివాజీ, అరవింద్ ,పార్టీ మండల నాయకులు పోశాద్రి,పాల్గొన్నారు.

# ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 23 (జనంసాక్షి) :** అఖిల భారత విద్యార్థి సమైక్య. ఏఐఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా కార్యాలయంలో భగత్ సింగ్ రాజు గురుదేవ్ 94వ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు .ఎల్. దశరథ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ పి శివప్రసాద్ మాట్లాడుతూ భగత్ సింగ్ రాజు గురు సుగుదేవ్ ఆశలను కొనసాగిస్తామని, అదేవిధంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ అమలు చేయాలని. భగత్ సింగ్ వర్ధంతిని జయంతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారకంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు, దేశ స్వతంత్రం కోసం ఇంగ్లీష్ ప్రభుత్వాన్ని గడగడలాడించిన వీరులని వారన్నారు. ఒక మనిషిని మరో మనిషి దోపిడి లేని సమాజం కావాలని అందరి సమానత్వంగా బతకాలని బానిసత్వాన్ని కొనసాగించరాదని, దేశ సంపదను కొల్లగొట్ట రాదని ప్రతి పౌరునికి దేశంలో స్వతంత్రంగా బ్రతికే హక్కు ఉండాలని, ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈరోజుకు 94 సంవత్సరాలు అవుతున్న దేశంలో తెల్లదొరలు పోయిన తర్వాత మరోసారి నల్ల దొరలుగా దేశాన్ని దోచుకుంటున్నారని, వారన్నారు. ఇప్పటికైనా భగత్ సింగ్ కలలు కన్నా ఆశయాలను ముందుకు తీసుకోదామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు ఎల్ దశరథ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ పి శివప్రసాద్ జిల్లా నాయకులు ఎల్. సంపత్, జస్వంత్, రాజు, సాయి, సంనత్, నిరంజన్, గణేష్, రాజకుమార్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి బాలరాజు, దేవయ్య, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన విపిఓల సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 23 (జనంసాక్షి) :** గత ప్రభుత్వం మమ్మల్ని దొంగలుగా చూసిందని, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ వ్యవస్థను బిఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పరిపాలన అధికారులుగా గుర్తిస్తూ ఆ వ్యవస్థను తిరిగి తీసుకువస్తూ జీవో నెంబర్ 41నీ విడుదల చేసిన ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి, ఇతర మంత్రులకు వీఆర్వోల రాష్ట్ర సంఘం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని గ్రామ పరిపాలన అధికారుల సంఘం రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ మాణిక్యం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్వోలకు జీవో నెంబర్ 41 ద్వారా గ్రామ పరిపాలన అధికారులుగా నియమించిన రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి ముఖ్యమంత్రికి, రెవెన్యూ శాఖ మంత్రికి, ఇతరశాఖల మంత్రులకు, శాసనసభ్యులకు, జేఏసీ నాయకుడు లచ్చి రెడ్డి, గరికే ఉపేందర్ రావులకు విఆర్ఓల అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. గత ప్రభుత్వం మమ్ములను దొంగలుగా చిత్రీకరించి చెట్టుకు ఒకరిని, గుట్టకొక్కర్ని చేసి మా పరువు ప్రతిష్టలు దెబ్బతిసి గ్రామ పరిపాలన కుంటుపడే విధంగా చేసిందని, ప్రజలకు అందుబాటులో లేకుండా వీఆర్ఏలను, వీఆర్వోలను వివిధ. శాఖలకు కేటాయించి గ్రామ పరిపాలనను చిందరవందర చేసిన గత. ప్రభుత్వం తప్పుల్ని గ్రహించిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు గ్రామస్థాయిలో మంచి పరిపాలన అందించడానికి, ప్రతి సంక్షేమ పథకాలు అర్హులకు చేరడానికి అర్హులు ఎవరో అనర్హులు ఎవరో లెక్క తేల్చి 62 శాఖలకు సంబంధించిన మంచి సుపరిపాలన అందించడా నికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి మా కామారెడ్డి జి ల్లా వీఆర్ఏల సంక్షేమ సంఘం తరపున, బాధిత ప్రజల తరపున ధన్యవాదాలు తెలు పుతున్నామన్నారు. వారు దొంగతనాలు చేసేందుకు మమ్మల్ని దొంగలుగా చిత్రీక రిం చారని, రెవెన్యూ వ్యవస్థ గ్రామాలలో ఉంటే కొత్తగా అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం భూములను దోచుకోవడం సాధ్యం కాదని గ్రహించి, ధరణినీ తీసుకువచ్చి అందులో మేము ఎక్కడ అడ్డుపడిని జాలు ప్రజలకు చెప్తామని ఉద్దేశంతో మమ్మల్ని దొం గలుగా చిత్రీకరించి మా వ్యవస్థనే నిర్వీర్యం చేసేం దుకు తీవ్ర ప్రయత్నం చేసి చివరికి మమ్మల్ని చెట్టుకొ క్కర్ని, గుట్టకు ఒక్కరిని అన్నట్లుగా బదిలీ చేశారని విమర్శించారు.

# ఘనంగా తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్ జన్మదిన వేడుకలు



**పెద్దపల్లి,మార్చి 23(జనంసాక్షి) :** పెద్దపల్లి పట్టణంలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల ఆశ్రమంలో ఆదివారం టీపీసీసీ ఎస్సీసెల్ కన్వీనర్ పెర్క సంతోష్ ఆధ్వర్యంలో, తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకే కటింగ్ చేసి,పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ ఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షులు మేకల సతీష్,బీసీ సంఘం మండల అధ్యక్షులు కలవేన రవి,కలవేన ఓదెలు,జోగు రాజయ్య ,సది పాల్గొన్నారు.

# విద్యుత్ ఆర్టిజన్స్ గర్జన జయప్రదం చేయండి



**మంథని, (జనంసాక్షి) :** మార్చ్ 25 వ తేదిన విద్యుత్ ఆర్టిజన్స్ గర్జన జయప్రదం చేయాలని జేఏసీ పెద్దపల్లి జిల్లా కోచ్ చైర్మన్ దుర్గం విశ్వనాథ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ సంస్థలో పనిచేసినటువంటి ఆర్టిజన్ కార్మికులను రెగ్యులర్ పోస్టులకు కన్వర్షన్ చేయాలని, విద్యార్హతను బట్టి వారికి సబ్ ఇంజనీర్, జేఎల్ఎం, జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్టేనేట్ పోస్టులని ఇవ్వాలని అనేక దపాలుగా పోరాటాలు నిర్వ హిస్తూనాము గతంలో ఎన్నికల ముందు ప్రస్తుత విద్యుత్ శాఖ మంత్రి బట్టి విక్రమార్క పాదయాత్రలో కార్మికులకు హామీ ఇచ్చారు. అదేవిధంగా ముఖ్యమంత్రి దృష్టి కూడా ఈ సమస్యను తీసుకెళ్లడం జరిగింది, మేనేజ్మె ంట్ దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగింది, 20వేల మంది ఆర్టిజన్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 94వ వర్ధంతి




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 23 (జనంసాక్షి) :** కామారెడ్డి జిల్లా కేంద్రంలో స్థానిక ఎస్సి కాలేజీ హాస్టల్‌లో భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 94వ వర్ధంతిలో భాగంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ముదాం అరుణ్ మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదనికి వ్యతిరేకంగా విరోచత పోరాటం చేసి ఉరి కొయ్యలను ముద్దాడి భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌లు ఈ దేశ స్వాతంత్రం కోసం ప్రాణ త్యాగాలు చేసారని కొనియాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్ వర్ధంతిని అధికారంగా నిర్వహించాలని డిమాండ్ చెసారు. నేటి యువత భగత్ సింగ్ ని ఆదర్శంగా తీసుకోని విద్యారంగా సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లాఉపాధ్యక్షులు రాహుల్ సహాయ కార్యదర్శి నితిన్ నాయకులు శ్రీకాంత్, నవీన్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రథోత్సవ సభకు తరలి వెళ్లిన బిఆర్ఎస్ నాయకులు



**పెద్దపల్లి,మార్చి 23(జనంసాక్షి) :** బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో జరుగుతున్న రజతోత్సవ సన్నాహక సమావేశానికి భారీగా తరలిన పెద్దపల్లి నియోజకవర్గ మాజీ జెడ్పిటిసిలు, ఎంపీపీలు, మాజీ సర్పంచులు, ఎంపిటీసీలు, నాయకులు భారీగా తరలి వెళ్లారు.

# మైనారిటీ సోదరులకు ఇఫ్తార్ విందు

- మతసామరస్యానికి ప్రతీక
- ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందిస్తాయి
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు





**పెద్దపల్లి,మార్చి 23(జనంసాక్షి) :** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలు చేపట్టిన పెద్దపల్లి ప్రాంత ముస్లిం సోదరులకు స్థానిక పెద్దపల్లి పట్టణంలోని ఎం.బి గార్డెన్స్‌లో ఆదివారం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో మైనార్టీల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, మైనారిటీలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించి వారికి చదువు, ఉద్యోగాలలో పురోగతిని కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, రానున్న రోజుల్లో యువ వికాసం ద్వారా మైనార్టీ యువకుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటునందిస్తామని, ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందిస్తాయని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ మైనార్టీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో ముస్లిం యువత మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎల్ హోరు బెట్టింగ్‌ల జోరు

◆ **యువతకు బుకీలు గాలం**

**బిచ్కుంద, మార్చి (జనంసాక్షి) :** ఐపీఎల్ టోర్నీ ప్రారంభమైంది. ఎక్కడ చూసినా క్రికెట్ అభిమానులు టీవీలకు అతుక్కుపోతున్నారు. నగరాలు, పట్టణాలు, పల్లెటూళ్లలోనూ సైతం క్రికెట్ ఫీవర్‌తో ఊగిపోతున్నారు. మరోవైపు ఐపీఎల్ పేరిట బెట్టింగ్ జోరందుకున్నది. చాపకింద నీరులా వ్యాపిస్తున్నది. ప్రధానంగా యువకులు బెట్టింగ్‌కు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. కొంతమంది తక్కువ టైంలో ఎక్కువ మనీ సంపాదించవచ్చనే అత్యాశతో సర్వం కోల్పోతున్నారు. క్రికెట్ ప్రేమికుల వ్యసనాన్ని, బలహీనతలను ఆసరాగా చేసుకొని బెట్టింగ్ బుకీలు ముఠాలు తమ బుట్టలో వేసుకుంటున్నాయి. కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ పరిధిలో రంగంలోకి దిగిన పలు ముఠాలు ప్రత్యేక గ్రూపులను ఏర్పాటు చేసి బెట్టింగ్ నడిపిస్తున్నట్లు తెలిస్తోంది. క్రీడా రంగంలో ప్రస్తుతం యువత ఎక్కువగా క్రికెట్‌పై మక్కువ చూపుతోంది. ఆటలంటే అందరికీ అభిమానమే అయినా. క్రికెట్ అంటే చిన్న పిల్లవాడు మొదలు.. పెద్దల వరకు మోజు లేని వారు ఉండరంటే అతిశయోక్తికాదు. ఈ ఏడాది మార్చి 22 శనివారం ప్రారంభమైన ఐపీఎల్ (ఇండియన్ ప్రీమియర్ లీగ్) క్రికెట్ మ్యాచ్‌లపై యువత ఆన్‌లైన్ బెట్టింగ్‌లు జోరుగా సాగుతున్నాయి. పట్టణాలతో పాటు పలు గ్రామాల్లో సైతం యువకులు ఆన్‌లైన్ బెట్టింగ్‌కు పాల్పడుతున్నట్లు సమాచారం. ఇక మరి కొందరు ఇంట్లోనే టీవీల ముందు కూర్చుని ఆన్‌లైన్‌లో బెట్టింగ్ పెడుతున్నారు. రోజు ఒక్కోమ్యాచ్‌పై రూ.లక్షల్లో బెట్టింగ్ లు సాగుతోన్నట్లు సమాచారం. యువత ఇష్టాన్ని.. బెట్టింగ్ సంస్కృతిని ఆసరా చేసుకుంటున్న కొందరు క్రికెట్‌తో వ్యాపారం చేస్తున్నారు. కమీషన్లు తీసుకుంటూ బుకీలుగా మారుతున్నారు. రెండు వర్గాల మధ్య మధ్యవర్తిత్వం చేసి అందినకాడికి దండుకుంటున్నారు. సులువుగా డబ్బులు సంపాదించాలనే అత్యాశతో కొందరు స్నేహితులు బృందాలుగా ఏర్పడి బెట్టింగులకు పాల్పడుతున్నారు. అదే సమయంలో మందు పార్టీలు సైతం చేసుకుంటూ తాగిన మైకంలో





బెట్టింగ్‌లపై మోజు పెంచుకుంటున్నారు. కొన్ని సందర్భాల్లో ఒక్కోబాల్‌కు బెట్టింగ్ పెట్టి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. పైగా కొందరు అప్పుల పాలు అవుతున్నారు. ప్రధానంగా గూగుల్‌పే, పేటీఎం ఫోన్ పే ద్వారా సులభంగా మనీ ట్రాన్స్‌ఫర్ చేసుకునే అవకాశం ఉన్నందున సెల్‌ఫోన్ల నుంచి ఆన్‌లైన్ ద్వారా లావాదేవీలు జరుపుకుంటున్నారు. గతంలో ఇలాంటి సంఘటనలు అనేకం వెలుగుచూశాయి. ఇక మ్యాచ్‌లు ప్రారంభమైనప్పటి నుంచి ఆడేది ఎవరైనా సరే తమకు నచ్చిన ఆటగాళ్లపై గెలుపు ఓటములపై తమకున్న ఆలోచన విధానంతో బెట్టింగులు పెడుతున్నారు. ఇది ప్రతీరోజు కొనసాగుతూనే ఉంది. బిచ్కుంద పరిధిలో ఐపీఎల్ క్రికెట్ బెట్టింగులు రోజుకూ రూ.లక్షల్లో సాగుతున్నట్లు సమాచారం. యువత రానురాను విష వలయంలో చిక్కుకుంటోంది. ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ పై యువత మొగ్గు చూపుతున్నారు. ఇలాంటి సమయంలో అటు తల్లిదండ్రులు, ఇటు పోలీస్ అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆన్‌లైన్ బెట్టింగ్‌ల ద్వారా యువత పెడదారి పడుతోంది. ఇంట్లో తల్లిదండ్రులకు తెలియకుండా అవసరాల నిమిత్తం డబ్బులు అప్పుగా తీసుకుని మరీ కొందరు యువత క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారు. అవి అయిపోయాక స్నేహితుల వద్ద, బెట్టింగులో ఉన్న కొందరి పెద్ద మనుషుల వద్ద అధిక వడ్డీకి తీసుకుంటున్నారంటే అతిశయోక్తికాదు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు క్రికెట్ బెట్టింగ్ వ్యవహారంపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## టీఎన్ఎస్ఎఫ్ మోడల్ ఎంసెట్ నీట్ పరీక్ష విజయవంతం

**కామారెడ్డి జిల్లా పదనిది, మార్చి 23 (జనంసాక్షి) :** ప్రతిభా పరీక్షలు విద్యార్థుల భయాన్ని తొలగిస్తాయి టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు తెలుగునాడు విద్యార్థి సమాఖ్య టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విఆర్కే అకాడమీలో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు మోడల్ ఎంసెట్ నీట్ పరీక్షను నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షలు 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు మాట్లాడుతూ ఎంసెట్,నీట్ పరీక్షలకు పోటీ తీవ్రంగా పెరిగిపోవడం జరిగిందని సరైన ప్రణాళికతో ముందుకు వెళ్తేనే మంచి కళాశాలల్లో సీటు పొందడం జరుగుతుందని విద్యార్థులకు సూచించారు. ఈ పరీక్ష నిర్వహించడానికి సహకరించిన ఆర్కే విద్యాసంస్థల సీఈవో జైపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రముఖ గణిత శాస్త్ర అధ్యాపకులు జాలిగామ శ్రీకాంత్ మాట్లాడుతూ చిన్న వయసులోనే లక్షల రూపాయల ప్యాకేజీని ఇంజనీరింగ్ విద్యార్థులు పొందుతున్నారని దాని కోసం సరియైన గైడెన్స్ తీసుకుని విద్యార్థులు జీవితాల



ను ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దుకోవాలని అన్నారు. పరీక్ష అంటే భయాన్ని వదిలి అనుకూల వాతావరణం పెంపొందించుకుంటే ఉన్నత సాయి ర్యాంకులు సాధించవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్కే ప్రిన్సిపాల్ దత్తాద్రి,కోఆర్డినేటర్ నవీన్,టీఎన్ఎస్ఎఫ్ జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ అంజల్ రెడ్డి,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్,ఉపాధ్యక్షులు వెంకటరమణ అధ్యాపకులు గోవర్ధన్ రెడ్డి,శ్రీధర్,మహేష్ నరేష్,ధర్మపురి,శేఖర్,నవీన్,శ్రీ వాణీలు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థి సేన ఆధ్వర్యంలో భగత్ సింగ్‌కి కొవ్వొత్తులతో ఘన నివాళి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 23 (జనంసాక్షి) :** ఉరికంబను ముద్దాడిన భరతమాత ముద్దుబిడ్డ భగత్ సింగ్ కొత్మీర్కార్ వినయ్ కుమార్ ఈ రోజు కామారెడ్డి జిల్లా కేంద్రంలో విద్యార్థి సేన ఆధ్వర్యంలో భరతమాత ముద్దుబిడ్డ భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలవేసి కొవ్వొత్తులతో ఘన



నివాళులర్పించారు ఈ సందర్భంగా విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు కొత్మీర్కర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ భారత స్వాతం త్ర్య పోరాటంలో అగ్రనాయకుడిగా నిల్చిన మహానాయకుడు. ఆయన జీవితం, పోరాటం, ఆలోచనలు ప్రపంచ వ్యాప్తంగా ప్రజాస్వామ్య దృక్పథాన్ని, మానవ హక్కుల రక్షణను ప్రోత్సహించాయి. భగత్ సింగ్ ధైర్యం, త్యాగం, మరియు స్వాతంత్ర్యం కోసం చేసిన పోరాటం సమాజంలో మార్పు కోసం, అసమానతలకు వ్యతిరేకంగా నిలబడడానికి, యువతను ప్రేరేపించాయి అన్నారు. భగత్ సింగ్ యొక్క పోరాటం కేవలం బ్రిటిష్ ప్రభుత్వాన్ని కూల్చడమే కాకుండా, భారతదేశంలోని అన్ని వర్గాలకు స్వాతంత్ర్యం, స్వేచ్ఛ, మరియు న్యాయం కోసం తన జీవితం అర్పించిన మహానాయకుడిగా ప్రపంచం చరిత్రలో నిలిచారు. ఆయన చూపించిన మార్గంలో యువత ఉత్సాహంగా, ధైర్యంగా ముందుకు సాగాలని, సమాజంలో నిజమైన మార్పు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సేన నాయకులు సురేష్, నాగరాజు, గోరవ్, కళ్యాణ్, జాదవ్, శ్రీకాంత్, వంశీ మరియు తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి న్యూస్ నంబర్ వన్



చొప్పదండి,(జనంసాక్షి):మండలంలోని కొలిమకుంట గ్రామంలో సన్ రైజ్ హాస్పిటల్, ,స్టార్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం కు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఉచిత వైద్య శిబిరంలో వైద్యులు 214 మంది వైద్య పరీక్షలతో పాటు కొంతమంది ఈసీజీ, షుగర్ పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేసినట్లు జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్,మాజీ సర్పంచ్ తాళ్ళపల్లి సుజాత తెలిపారు. గ్రామంలో ఉచిత వైద్య పరీక్షలు అందజేసిన సన్రైస్,స్టార్ ఆసుపత్రి యజమాన్యానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేందర్, సత్తు శ్రీనివాస్, ఆకుల సురేష్, ఏ గోళ్లపు రాజు గౌడ్, హాస్పిటల్ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

## హుజురాబాద్ గాయత్రి బ్రాహ్మణ సంఘం నూతన అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక

**హుజూరాబాద్, మార్చి 23 (జనంసాక్షి) :** హుజురాబాద్ గాయత్రి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీకి అధ్యక్షుల, కార్యదర్శి పదవికి ఎన్నికలు ఆదివారం పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం, వాసవి కళ్యాణ మండపంలో ఎన్నికలు నిర్వహించారు.



ఈ సంఘంలో మొత్తం 245 మంది సభ్యులకు గాను, 175 మంది సభ్యులు ఈ ఎన్నికలలో పాల్గొన్నారు. అధ్యక్ష పదవికి చెన్నూరు సురేష్ కుమార్ మరియు ఎలాబాక కృష్ణకుమార్ పోటీ పడగా చెన్నూరు సురేష్ కుమార్ కి 103, ఎలబాక కృష్ణకుమార్ కి 67, చెల్లుబడి కాకుండా 5 ఓట్లు నమోదు అయ్యాయి. కార్యదర్శి పదవికి అనురాగ్ రోహిత్ దామెర మరియు చిట్టెంపల్లి ఉపేందర్ రావు పోటీ పడగా అనురాగ్ రోహిత్ దామెరకి 117, చిట్టెంపెల్లి ఉపేందర్ కి 53 ఓట్లు రాగా 5 ఓట్లు చెల్లుబాటు కాకుండా పోయాయి. దీంతో అధ్యక్షులుగా చెన్నూరు సురేష్ కుమార్, కార్యదర్శులుగా అనురాగ రోహిత్ దామెరలు ఎన్నిక అయినట్లుగా ఎన్నికల అధికారులు తెలిపారు. అలాగే కోశాధికారిగా భాగవతుల శ్రీకాంత్ శర్మ, ఉపాధ్యక్ష పదవికి కొదుమగుళ్ల నందకిషోర్ చార్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి ఎర్రం శ్రీనివాస్, వెలగందుల సాగర్, నెల్లి లక్ష్మీపతి జయపాల్ రెడ్డిలు తెలిపారు. గెలుపొందిన వారికి ధ్రువీకరించి ఎన్నిక కాబడినట్లు వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మిగతా సభ్యులకు గాయత్రి బ్రాహ్మణ సంఘం నాయకులు, సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ముత్తారం, మార్చి 23(జనంసాక్షి) :**ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో 1988-1989 సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఇక్కడ విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు వివిధ స్థాయిలో



ఉన్నవారు అందరూ హాజరయ్యారు. పూర్వ విద్యార్థులు నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. పూర్వపు విద్యార్థులు నాటి ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చాలా సంవత్సరాల తర్వాత అప్పట్లో చదువుకున్న మిత్రులను కలవడం చాలా సంతోషకరమని ఈ పాఠశాలల్లో చదివి కొందరు ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రైవేటు రంగాల్లో రాజకీయ రంగాల్లో రాణిస్తున్నామని ఈ క్రమం 2025 సంవత్సరం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహిచడం సంతోషంగా ఉందన్నారు . తమకు విద్యను బోధించిన కేదారి, ఐలయ్య, రవీందర్, రాజయ్య, లక్ష్మీనారాయణ, మరికొంత మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు నాంసాని సమ్మయ్య,బిరుదు గట్టయ్య, సంపత్,కిషన్ రెడ్డి, సంపూర్ణం తో పాటు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాల పండుగ

**చొప్పదండి ,మార్చి 23 (జనంసాక్షి):**చొప్పదండి పట్టణంలో మాదిగ కులస్తుల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా పోచమ్మ బోనాల పండుగను నిర్వహించుకున్నారు. ప్రతిఏటా నిర్వహించుకునే బోనాల పండుగలో భాగంగా ఆదివారం మహిళలు బోనమెత్తుకొని డప్పు చప్పులతో ఊరేగింపుగా



వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పోచమ్మ బోనాల పండుగలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ హాజరై ప్రతి ఏటా నిర్వహించే పోచమ్మ బోనాల పండుగలో భాగంగా ఆదివారం పోచమ్మ బోనాలను నిర్వహించామని తెలిపారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి అందరూ సంతోషంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు .కార్యక్రమంలో కుల సంఘ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## ముంపు గ్రామాల సమస్యల పరిష్కారానికి కృషి

◆ **ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,(జనంసాక్షి) :** ముంపు గ్రామాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం సాయంత్రం వేములవాడ అర్బన్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో రూ 2



కొట్ల 25 లక్షలతో నూతన సిసి రోడ్లు సైడ్ డ్రైన్ ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ముందుకు పోతున్నామన్నారు. ముంపు గ్రామాల సమస్యలు తెలిసిన వాడిగా ముంపు గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం ముంపు గ్రామాల సమస్యలు గాలికి వదిలేసిందని,ఆనాడు మీ పాదంలో పాదం కలిపిన వాడిగా మీ ఇంట్లో ఒకటిగా ఉన్నానని తెలిపారు. ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్ల కింద రూ 230 కోట్లతో 4696 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ముంపు గ్రామాల ప్రజలకు మిడ్ మానేరులో ఉపాధి హామీ పథకానికి సంబంధించిన అంశాలను పరిశీలించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బడుగు బలహీన వర్గాల పార్టీ

**ఐఎన్‌టీయూసీ ఆర్జీ-2 ఏరియా ఉపాధ్యాక్షుడు శంకర్ నాయక్**



**యైటీంక్లయిన్ కాలని మార్చి 23 (జనంసాక్షి) :**
కాంగ్రెస్ పార్టీ అంటేనే భారతదేశంలోని ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ బడుగు బలహీన వర్గాల పార్టీయని ఐఎన్‌టీయూసీ ఆర్జీ-2 వైస్ ప్రెసిడెంట్ బీ. శంకర్ నాయక్ అన్నారు. అసెంబ్లీలో ఎస్సీ,బీసీ బిల్లును ప్రవేశపెట్టినందుకుగాను బ్రాంచి నాయకుడు ఆకుల రాజిరెడ్డి, కొంగర రవీందర్ అధ్యక్షతన ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 ప్రాజెక్టు ఆవరణలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, జనక్ ప్రసాద్‌కు పాలాభిషేకం చేసి మాట్లాడారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే కుల గణన చేసిన సాహసోపేత ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చరిత్ర పుటల్లోకి ఎక్కుతారని కొనియాడారు. కానీ నేటి ప్రభుత్వం 1,50,000 మంది సిబ్బందితో 53 రోజులపాటు పగడ్బందీగా సర్వే నిర్వహించి సరైన లెక్కలను తీసిందన్నారు. ఇది జీర్ణించుకోలేని కొన్ని ప్రతిపక్ష పార్టీలు, వ్యక్తులు నేటి ప్రభుత్వం పైన దుమ్మెత్తి పోయడం సమంజసం కాదన్నారు. ప్రతిపక్ష పార్టీల పసలేని ఆరోపణలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి అక్రంఖాన్, మల్లేష్, బ్రాంచ్ నాయకులు తోకల సమ్మయ్య, గన్నుశ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పారశాలలకు మధ్యాహ్న భోజన వంట పాత్రల పంపిణీ



**సుల్తానాబాద్, మార్చి 23(జనంసాక్షి) :**
మండలంలోని మొదటి విడుతలో భాగంగా 37 ప్రభుత్వ పారశాలలకు మధ్యాహ్న భోజన వంట పాత్రలను సరఫరా చేయడంలో భాగంగా ఆయా పారశాలలకు విద్యార్థుల సంఖ్యను బట్టి వంట పాత్రలైన అన్నం, కూరగంజులు, బకెట్స్, బేసిన్స్, సరుకులు నిల్వ చేసే స్టీలు డబ్బాలు, గంటెలు ప్రభుత్వం నుండి పాఠశాలలకు సరఫరా చేయడం జరిగింది. ప్రభుత్వం ద్వారా మధ్యాహ్న భోజన వర్కర్లకు ఎండీఎం వంట పాత్రలు సరఫరా చేయడం పట్ల మధ్యాహ్నం భోజన కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

## మెడికవర్ కార్డు ఎన్నో ప్రయోజనాలు జేల్ల వెంకటస్వామి

**ముస్తాబాద్ మార్చి 23( జనంసాక్షి):**
ప్రైవేట్ హాస్పిటల్ నిర్వాహకులు ప్రజలకు సేవ చేయలేని ఒక సంకల్పంతో రాజన్న సిరిసిల్లలో వివిధ మండలాలతో పాటు గ్రామాలలో పెరుగుతూ క్యాంపులు ఏర్పాటు చేసి మెడికవర్ హాస్పిటల్ నిర్వాకులు చిన్న లింగాపూర్ గ్రామంలో కార్డులు పంపిణీ చేశారు ప్రజలకు కార్డు ద్వారా చికిత్సలు అందించడానికి ఉపయోగపడతాయని బీసీ స్టడీ డైరెక్టర్ జిల్లా వెంకటస్వామి అన్నారు.



# నేత్రదానం వల్ల అంధులైన వారికి చూపు ప్రసాదించవచ్చు

**డీవైజీఎం జీవీఎం విజయ్ కుమార్**



**యైటీంక్లయిన్ కాలని మార్చి 23 (జనంసాక్షి) :**
నేత్రాదానం చేయడంతో మరో ఇద్దరి అంధులకు చూపును ప్రసాదించి నవారమవుతామని సిమ్‌టార్స్ డీవైజీఎం జీవీఎం విజయ్ కుమార్ అన్నారు. సింటార్స్‌లో సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చోవదవరపు లింగమూర్తి ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై నూతన ఉద్యోగులకు అవగాహన కల్పించారు.
మరణానంతరం మానవ శరీరాలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని, నేత్రదానం వల్ల అంధులైన వారికి చూపు ప్రసాదించవచ్చని, అవయవ దానం వల్ల మరికొందరికి పునర్జన్మ ప్రసాదించవచ్చని, శరీర దానం వైద్య కళాశాల విద్యార్థుల విద్యాబోధనకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. మరణాంతరం శరీరాలను ఖననం చేసినా, దహనం చేసినా ప్రయోజనం ఉండదని కనుక వాటిని సమాజ ప్రయోజనాల కోసం వైద్య కళాశాలలకు ఉపయోగించాలని సూచించారు. మొదటగా సింటార్స్ డివైజియం జీవీఎం విజయ్ కుమార్ నేత్రదానానికి ముందుకు వచ్చి డోనార్ కార్డ్ స్వీకరించారు. అలాగే శిక్షణ పొందిన 30 మంది యువ ఉద్యోగులు సదాశయ ఆశయానికి సంసిద్ధత ప్రకటించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు వారికి డోనర్ కార్డులు అందజేశారు. నేత్ర అవయవ శరీర దానాలకు ముందుకు వచ్చిన యువకులను ఫౌండేషన్ సభ్యులు అభినందించారు.



## కేటీఆర్ రథోత్సవ కార్యక్రమానికి తరలిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు యూత్ నేతలు

**సుల్తానాబాద్,మార్చి 23(జనంసాక్షి) :**
ఆదివారం మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై వి కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన రజోత్సవ సన్నాక సమావేశానికి సుల్తానాబాద్ మండల బి ఆర్ఎస్ పార్టీ నాయకులు, యూత్ నేతలు భారీగా కరీంనగర్కు, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి నాయకత్వంలో తరలి వెళ్లారు. వారిలో మాజీ ఎంపీపీలు పొన్నమనేని బాలాజీ రావు, పాల రామారావు, తిప్పారపు దయాకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, యూత్ నేతలు పురం రమణ, గొట్టం మహేష్, వహీద్, మహమ్మద్ రఫిక్, కనవేన సతీష్, కాంపల్లి రాజు, గొట్టం రాజు, ప్రభాకర్ తదితరులు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమావేశంలో కేటీఆర్ తమ రాజకీయ ప్రణాళిక భవిష్యత్తును దిశా దశ నిర్దేశం చేశారని స్పష్టం చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి సీఎం కేసీఆర్ గా తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## కేటీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

**కిషన్ మోర్చా మండల అధ్యక్షుడు కోడ రమేష్**



**గంభీరావుపేట మార్చి 23 (జనంసాక్షి ):**
తెలంగాణ రాష్ట్రంలోనీ ఎమ్మెల్యే లు, వారి యొక్క నియోజకవర్గ అభివృద్ధి నిధుల కోసం, ప్రజల సమస్యల, పట్ల అసెంబ్లీ సమావేశాలలో మాట్లాడతా ఉంటే సిరిసిల్ల మాజీ మంత్రి కేటీ రామారావు సిరిసిల్ల నియోజకవర్గ అభివృద్ధికి నిధులను, ప్రజా సమస్యలను ప్రస్తావించకుండా అధికార పక్షం పై విమర్శలు, చేసుకుంటూ నియోజకవర్గ సమస్యలను ,అభివృద్ధిని గాలికి వదిలేసి అసెంబ్లీ వాక్ అవుట్ లకు అధ్యక్షత, వహిస్తున్న వ్యక్తి ఎమ్మెల్యేగా కొనసాగుటకు అనార్హుడని వెంటనే తన ఎమ్మెల్యేపదవికి, కేటి రామారావు రాజీనామా చేయాలని, భాజపా కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కోడె రమేష్, డిమాండ్ చేశారు. కేటీఆర్ కు ఎప్పుడు అధికారం లోకి రావాలనే ధ్యాస , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ను విమర్శించడం ,తప్ప ప్రజల సమస్యలపై, నియోజకవర్గ అభివృద్ధి కి నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరడం లేదు. అసెంబ్లీ సమావేశాల్లో లక్షల్లో జీతాలు, తీసుకుంటూ అసెంబ్లీ కి రాని కేసీఆర్, మరియు నియోజక సమస్యల పట్ల, అభివృద్ధిపై పట్టింపు లేని కేటీఆర్ లు ప్రజలు కట్టబెట్టిన ఎమ్మెల్యే, పదవుల నుండి వైదొలగి రాష్ట్ర ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.



## యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**- క్రికెట్ పోటీల విజేతలకు ఫైనల్ రూ. 20 వేల నగదు అందజేసిన మెగా 369 డెవలపర్స్**

**వేములవాడ,మార్చి 23 (జనంసాక్షి):**
యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎలాంటి దురాలవాట్లకు పోకుండా క్రీడలపట్ల ఆసక్తి చూపాలని అన్నారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని 3 వ వార్డు అయ్యోరుపల్లి గ్రామంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా విలేజ్ టు విలేజ్ ప్రీమియర్ లీగ్ ఫేస్ 1 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో 40 గ్రామాలు 58 టీములు పాల్గొని హెూరాహెూరీగా జరిగిన ఈ టోర్నమెంట్లో ఫైనల్ కు వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల (ఎసిసి)టీం, అయ్యోరుపల్లి టీములు చేరుకున్నాయి. ఆదివారం నిర్వహించిన ఫైనల్ లో ఎదురుగట్ల క్రికెట్ క్లబ్ టీం, అయ్యోరిపల్లి టీములు తలపడగా 4 వికెట్ల తేడాతో 56 రన్స్ చేసి విజయం సాధించిన ఎదురుగట్ల క్రికెట్ క్లబ్ టీం, రెండవ స్థానంలో అయ్యోరిపల్లి టీం నిలిచింది. మొదటి స్థానంలో నిలిచిన ఎదురుగట్ల టీంకు మొదటి బహుమతిగా 20వేల రూపాయల నగదు ను మెగా 369 డెవలపర్స్ ప్రొప్రైటర్ నేదురి రాజు టీం సభ్యులు అందజేశారు. రెండవ బహుమతి అయ్యోరుపల్లి టీంకు తాజా మాజీ కౌన్సిలర్ నిమ్మచెట్టి విజయ్ 10 వేల రూపాయల నగదు అందజేశారు. మొదటి, రెండవ స్థానంతో పాటు మాన్ అఫ్ ది సిరీస్ ట్రోఫీలను ఉల్లెందుల మల్లేశం, రాజు, మల్లేశం,వంగల కర్ణ తో పాటు గ్రామ మాజీ సర్పంచ్ వడిజె మల్లయ్య తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు తిరుపతి, అనిల్ ,అశోక్, శేఖర్, నగేష్, రజనీకాంత్, మారుతి తోపాటు వడిజె నాగరాజ్, తిరుపతి,వి,మళ్ళీ, ఎల్. రాజు,రవి,మల్లయ్య,రఘుపతి,మహేష్,శంకరయ్య,శ్రీనివాస్, బిమరావు,రాకేష్,శేఖర్,రమేష్, పర్శ రామ్,ఎం .రాజు, బన్నీ,దివాకర్, రవికాంత్, వంశీ, అరుణ్ దితరులు ఉన్నారు.

# అన్ని వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం..

- లబ్ధిదారులకు చెక్కులను అందించిన ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్..
- కళ్యాణలక్ష్మీ లబ్దిదారులు 148.. షాధీముబారక్ లబ్దిదారులు 23..



**గోదావరిఖని, జనంసాక్షి:**
స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ఆధ్వర్యంలో కల్యాణలక్ష్మీ,షాదీముబారక్ చెక్కులను ఆదివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు.నియోజకవర్గంలోని రామగుండం, పాలకుర్తి, అంతర్గాం మండలాలకు సంబంధించిన 148 మంది కళ్యాణలక్ష్మీ, 23 మంది షాదిముబారక్ సంబంధించిన రూ.కోటి 71,19,836 విలువైన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతులమీదుగా అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్‌సింగ్ మాట్లాడుతూ అన్ని వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఆయన అన్నారు. ఇదే క్రమంలో రామగుండం నియోజకవర్గాన్ని ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికీ ఐదోసారి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశామని ఆయన స్పష్టం చేశారు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేరు గొప్ప ఊరు దిబ్బలాగా తయారు చేసిన ఈ ప్రాంతాన్ని సుందరీకరణ చేసే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు సూచనలతో కోట్లాది రూపాయల నిధులను వెచ్చించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు.ప్రధానంగా ప్రభుత్వ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన వారికి ఎప్పటికప్పుడు అందిస్తున్నామన్నారు. గోదావరిఖని పట్టణంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు.కొద్ది రోజుల్లోనే వ్యాపార వర్గాలకు అందుబాటులోకి వచ్చే విధంగా నిర్మాణాలు చేపడుతున్నామన్నారు.ఓవైపు అభివృద్ధికి అడుగులు వేస్తుంటే..కాలం చెల్లిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.వారికి ఇప్పటికే ప్రజలు బుద్ధి చెప్పారని, అయినప్పటికీ వారి ధోరణి మార్చుకోవడం లేదని అన్నారు.ప్రధానంగా పట్టణ వ్యాపార కేంద్రాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు.
కొద్ది రోజులు ఇబ్బందులు ఉన్నప్పటికీ భవిష్యత్తులో మంచి ఫలితాలను చూస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో భాగంగా ప్రతి ఒక్కరు నేరుగా తమ సమస్యలు చెప్పుకునే వీలుగా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు అలాగే ప్రభుత్వ అధికారులను సైతం అలర్ట్ చేస్తున్నామని చెప్పారు. అభివృద్ధి విషయంలో ఎక్కడ వెనుకడుగు వేసే ప్రసక్తి లేదని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోదావరి కళా సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో..
## విశిష్ట మహిళ పురస్కారాల ప్రదానోత్సవం..




గోదావరిఖని, జనంసాక్షి:
గోదావరి కళా సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక పరశురాంనగర్‌లోని భారత్‌యూత్ ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు నిర్వహించారు.కార్యక్రమంలో రాష్ట్ర, జాతీయ స్థాయిలలో రాణిస్తున్న ఉత్తమ కళాకారుల భార్యామణులను విశిష్ట మహిళ పురస్కారాలతో ఘనంగా సన్మానించినారు.కళా సంఘాల అధ్యక్షులు కనకం రమణయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అతిధులుగా సీనియర్ జర్నలిస్టు, అంబేద్కరిస్ట్ బొంకూరి మధు,సీనియర్ పాత్రికేయులు నిట్టూరి జీవన్‌బాబు, గోదావరి కళా సంఘాల సమాఖ్య సలహాదారులు కాశిపాక రాజమౌళి,సీనియర్ అడ్వకేట్ గోదావరి కళా సంఘాల సమాఖ్య న్యాయ సలహాదారులు మేడ చక్రపాణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ప్రతి పురుషుని వెనుక మహిళ సహకారం ఉంటుందని, అనాదిగా మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, మహిళలకు పూర్తి స్వేచ్ఛను ఇవ్వాలని,మహిళలు ఎదిగితేనే సమాజం ఎదుగుతుందని బాబాసాహెబ్ అంబేద్కర్ మహిళలకు అన్ని రంగాలలో సమాన హక్కులను కల్పించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట్ల సుశీల, వడ్డేపల్లి సుజాత, దాముఖ సుశీల, సల్లం తిలక, సోగాల బుచ్చమ్మ, కాసిపాక రాజేశ్వరి, నూకల సావిత్రి, అట్ల రాజేశ్వరి,నాగుల కనకలక్ష్మి, గద్దల శైలజ, కారుపాకల మాధవి, తిప్పబత్తిని విజయ, బీరుక మల్లేశ్వరి, మాధురి పద్మ, బోడకుంట వెంకటలక్ష్మి, ఠాగూర్ భవాని, ఆసాల రాధాబాయి, కాసర్ల రాజమ్మ, కనకం సుమశ్రీ, విశిష్ట మహిళా పురస్కారాలను అందుకున్నారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీలో పని చేస్తున్న వారికి
# జీఓ ప్రకారం వేతనాలు ఇవ్వాలి..

ఆర్థిక..శ్రమదోపిడీ చేస్తున్న ఎలైన్ కాంట్రాక్టర్ తరుణ్‌పై చర్యలు తీసుకోవాలి..
మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ హిమాబిందు స్పందించాలి..
ఏఐటీయూసీ నాయకులు అబ్దుల్ కరీం, చంద్రశేఖర్ డిమాండ్..




గోదావరిఖని, జనంసాక్షి:
ప్రభుత్వ మెడికల్ కాలేజీలో పని చేస్తున్న వారికి జీఓ ప్రకారం వేతనాలు ఇవ్వాలని, ఆర్థిక..శ్రమదోపిడీ చేస్తున్న ఎలైన్ కాంట్రాక్టర్ తరుణ్‌పై చర్యలు తీసుకోవాలని, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ హిమాబిందు స్పందించాలని అల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) రామగుండం నగర కమిటీ అధ్యక్ష, ప్రధాన ప్రధానకార్యదర్శులు అబ్దుల్ కరీం, శనిగరపు చంద్రశేఖర్ తెలిపారు.ఈ సందర్బంగా వారు మాట్లడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో పనిచేసే సెక్యూరిటీ,శానిటేషన్, స్కావేంజర్ లకు ఎలైన్ సాఫ్ట్ ప్రయివేట్ లిమిటెడ్ కాంట్రాక్టర్ తరుణ్ కాంట్రాక్టు కార్మికులకు జీవో ప్రకారం జీతాలు ఇవ్వకుండా శ్రమ,ఆర్థిక దోపిడీ చేస్తూ కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నా కాంట్రాక్టర్ పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.గోదావరిఖనిలోని మెడికల్ కాలేజీ ప్రిన్స్ పాల్ హిమా బిందు గారు వెంటనే స్పందించి కాలేజీలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ప్రభుత్వ జీవో ప్రకారం వేతనాలు ఇవ్వకుండా ఆర్థిక శ్రమ దోపిడీ చేస్తూ నెలకు పదకొండు వేలు మాత్రమే ఇస్తూన్నా కాంటాక్టర్‌పై విచారణ జరిపి అతని సొసైటీ లైసెన్స్ రద్దు చేయాలనీ డిమాండ్ చేసారు.ఇప్పటి వరకు కార్మికులకు ఎంత పిఫ్ కట్ చేస్తున్నారో చెప్పడ్డం లేదన్నారు. కనీసం ఇఎస్ఐ కార్డ్స్ కూడా ఇవ్వలేని దర్భాగ్య పరిస్థితి అని వారు వాపోయారు.రోజు రోజుకు నిత్యావసరా ధరలు పేరేగి బ్రతికే పరిస్థితి లేదన్నారు.కార్మికులకు నెలకు నాలుగు సెలవులు ప్లేడే చేస్తే ఒక్క రెస్ట్ ఇస్తూ దసరా దీపావళి బోనస్ ఇవ్వాలని ప్రభుత్వం దారా ఇప్పించాలని డిమాండ్ చేసారు.మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ కార్మికులతో పనులు చేయించుకోవడమే కాకుండా వారికీ అండగా ఉండి కాపాడవలిసిన బాధ్యత మీపై ఉందన్నారు. కార్మికులకు ఇప్పటికైనే కాంట్రాక్టు కార్మికులకు ప్రభుత్వ జీవో ప్రకారం వేతనాలుఇప్పించి నెలకు నాలుగు సెలవులు పండుగ అడ్వాన్స్ బోనస్‌తో పాటు ప్లేడేలు చేస్తే కనీసం రెస్ట్ ఇవ్వడం లేదు కార్మికులకు అన్ని సదుపాయాలు కాల్పించాలని కోరారు.ప్రభుత్వం ద్వారా ఒక్క అధికారిని నియమించి కాంట్రాక్టు కార్మికుల సమష్యాలు పరిష్కరించాలని కోరారు.కాంట్రాక్టర్‌పై విచారణ చేసి ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా వ్యవహరిస్తున్న లైసెన్స్ రద్దు చేయాలనీ ఏఐటీయూసీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ కరీం,శనిగరపు చంద్ర శేఖర్ డిమాండ్ చేశారు.



## ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మక్కాన్..

**గోదావరిఖని, జనంసాక్షి:**
రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ చేతులమీదుగా శ్రీరేణుకాదేవి ఎల్లమ్మ దేవస్థానం ప్రతిష్టాపన ఆహ్వాన పత్రికను ఆదివారం విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరేణుక ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పారిశ్రామిక ప్రాంతంలోని ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని శ్రీరేణుకాదేవి ఎల్లమ్మతల్లి ప్రతిష్టాపన ఏప్రిల్ 2,3,4, తేదీలలో, బోనాలు 20, 21, 22, 23, తేదీలలో జరుగు బోనాల ఉత్సవాలలో గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని గౌడ బాంధవుల కులదైవం,గ్రామ దేవత రేణుక ఎల్లమ్మతల్లి ప్రతిస్థాపన కార్యక్రమానికి గోదావరిఖనిలోని అన్ని కులాల వారు పాల్గొనాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక ప్రాంత గౌడ సంఘం నాయకులు మెరుగు హనుమంతుగౌడ్, బొల్లపల్లి రాజమల్లుగౌడ్, బాలసాని స్వామిగౌడ్, వంగ శ్రీనివాసుగౌడ్, కోట రవిగౌడ్, జనగాం శ్రీనివాస్‌గౌడ్, మొడెం సురేందర్‌గౌడ్, బండి రమేష్‌గౌడ్, బెందె నాగభూషణంగౌడ్, పొన్నం విజయ్ కుమార్‌గౌడ్, పొన్నం లక్ష్మన్‌గౌడ్, ఎగోలపు శ్రీనుగౌడ్, బాలసాని తిరుపతిగౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## వీహెచ్ఆర్ ఫౌండేషన్ నిరుపేద ముస్లీంలకు
# రంజాన్ తోఫా పంపిణీ




గోదావరిఖని, జనంసాక్షి:
పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా వ్యాల్ల హరీష్‌రెడ్డి ఫౌండేషన్ ద్వారా తస్నీమ్ భాను– జాహిద్‌పాషా ఆధ్వర్యంలో గోదావరిఖని ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం 500మంది నిరుపేద ముస్లీం కుటుంబాలకు రంజాన్ తోఫా (నిత్యావసర సరుకుల) ఆదివారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బీఆర్ఎస్ రాష్ట్ర మైనార్టీ నాయకులు జమీలుద్దీన్, వ్యాల్ల హరీష్‌రెడ్డి ఫౌండేషన్ అధ్యక్షులు వ్యాల్ల అనసూయ, రాంరెడ్డి హాజరై నిరుపేద ముస్లీం కుటుంబాలకు రంజాన్ తోఫా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫౌండేష్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్‌రెడ్డి మానవతా హృదయంతో నిరుపేద ముస్లీం కుటుంబాల్లో రంజాన్ పండుగ సంతోషంగా జరుపుకోవాలన్నారు.నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.హిందు, ముస్లీంలు సోదర భావంతో పండుగలు జరుపుకోవడం తెలంగాణ సంస్కృతిగా కొనసాగుతుందన్నారు. భవిష్యత్‌లో నియోజకవర్గ వ్యాప్తంగా వీహెచ్ఆర్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ చేస్తామన్నారు. వీహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరెన్నో కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మున్వర్, సిగిరి రాము, మీర్ ఫయాజ్‌అలీ, హస్సేన్, టిప్పు సుల్తాన్, మొయిన్, పొలాడి శ్రీనివాసరావు, వంశీకృష్ణ, కొండ సురేష్, నర్సింగారావు, కడార్ల శ్రీధర్, అన్ను, బుర్‌హాన్, అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.